1993 నుంచి 2013 వరకు వెలువడిన **నడుస్తున్న చరిత్ర** కు నేటి రూపం

సంపుటి : 6
సంచిక : 1
పుటలు : 52
రు. 20 లు
తెనాలి

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

నుడి నాడు నెనరు

మార్చి 2020

శ్రీశార్వరినామ ఉగాది శుభాకాంక్షలు




## గుంటూరులో ఆదిధ్వని మహాప్రదర్శన



తెలుగునేలకి
వియత్నాంకి మధ్య
ఎంతో దూరం...కానీ
అక్కడ తొలిరాజ్యం మనదే.
ఆనవాళ్లతో సహా
మీ ముందుకు తెచ్చింది
'జగమునేలిన తెలుగు'
ధారావాహిక

- తెలుగురాష్ట్రాలు : పుండు ఒకచోటా మందు మరొకచోటా?!
- భాషావాణిజ్యమైనా పాలకుల్ని మేల్కొల్పలేదా?!
- తెలుగు గ్రంథ పరిష్కరణలో కంప్యూటర్ సాంకేతికత
- పడమటి గాలితో నివురు తొలగిన తెలుగు భాషా సాహిత్య సంపద

## ప్రజల చైతన్యంతోనే సమస్యకు పరిష్కారం

◆ తెలుగు అభివృద్ధి, సాధికారతల కోసం...
◆ తెలుగు భాషోద్యమ నిర్మాణం కోసం...
◆ ఆంధ్ర, తెలంగాణ, ఇతర రాష్ట్రాలు, విదేశాల్లోనూ ఉన్న తెలుగువారి కోసం...

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

సంపాదకుడు : డా॥ సామల రమేష్‌బాబు 9848016136

తోడ్పాటు : డా॥ గారపాటి ఉమామహేశ్వరరావు, డా॥ వెన్నిసెట్టి సింగారావు, డా॥ సుందర్ కొంపల్లి, రహ్మానుద్దీన్ షేక్, సరస్వతుల రామనరసింహం(సరసి), తమ్మా శ్రీనివాసరెడ్డి




**మార్చి 2020**

## రచయితలకు సూచనలు

తెలుగు భాష, సాహిత్యం,సాంస్కృతికతలతో పాటు తెలుగువారి చరిత్రకూ, సంస్కృతికీ, సాధికారతకూ, ప్రగతికీ చెందిన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై రచనలకు స్వాగతం. వ్యాసం, కథ, వచన కవిత, పాట -రచనను ఏ రూపంలోనైనా పంపవచ్చు.

1. వ్యాసాలు ముద్రణలో 1 నుండి 3 పుటలకు మించకూడదు. కథ 3 పుటలకు మించకూడదు. కవితలు 20 నుంచి 30 పంక్తులకు మించకూడదు. విమర్శలు విషయం పైనే ఉండాలి గాని వ్యక్తులపై గురిపెట్టి చేయరాదు. సరళమైన తెలుగులో వ్రాయాలి.

2. రచనలను యూనికోడ్‌లో గాని, అనుఫాంట్స్‌లో గాని టైప్ చేసి పి.డి.ఎఫ్ మరియు పి.ఎం.డి. రెండింటిలోనూ పంపాలి. లేదా ఎ4 సైజు కాగితంపై వ్రాసి, స్కాన్‌చేసి *editorammanudi@gmail. com* కు పంపాలి. కొరియర్ / రిజిస్టర్డ్ / సాధారణ పోస్టులో కూడా పంపవచ్చు.

3. రచనతో పాటు పోస్టల్ చిరునామా, ఫోన్ నంబరు, ఉంటే ఇ-మెయిల్ చిరునామా కూడా ఇవ్వాలి. ఈ వివరాలు లేని రచనల్ని తీసుకోలేము.

4. రచన స్వంతమేనని, ఇతర పత్రికల కుగాని, ఇంటర్నెట్ పత్రికలకుగాని పంపలేదని, ఇంతవరకు ఎక్కడా ప్రచురణ కాలేదని హామీ పత్రాన్ని తప్పనిసరిగ రచనతో జోడించాలి. ముందుగా సోషల్ మీడియాలో పెట్టిన రచనలను ప్రచురణకు స్వీకరించలేము.

వలగూడు (ఇంటర్నెట్)లో *www.ammanudi.org* చూడండి.

## లోపలి పుటలలో....


| | | | |
|---|---|---|---|
| అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం 2020... | | ఆద్రే అజూలే | 06 |
| **సంపాదక హృదయం:** | ప్రజల చైతన్యంతోనే సమస్యకు పరిష్కారం... | | 07 |
| **బోధనామాధ్యమం :** | తెలుగురాష్ట్రాల్లో.. | ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు | 09 |
| **పట్టునితనం :** | భాషా వాణిజ్యమైనా... | వెన్నెలకంటి రామారావు | 11 |
| **సాంకేతికత :** | తెలుగు గ్రంథపరిష్కరణలో | ఆచార్య పులికొండ సుబ్బాచారి | 14 |
| **వ్యాసపరంపర:** | పడమటి గాలితో... | ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి | 18 |
| **బోధనా మాధ్యమం:** | మాతృభాషా మాధ్యమ... | డా॥ అప్పిరెడ్డి హరినాథరెడ్డి | 22 |
| **తిరగమోత:** | స్థానిక పదజాలమే అమ్మభాష | సడ్లపల్లె చిదంబరరెడ్డి | 24 |
| **సంప్రదాయం-సాధికారిత:** | తోకచుక్క - వేగుచుక్క | డా॥ పి.శివరామకృష్ణ'శక్తి' | 26 |
| **పట్టునితనం:** | మాతృభాషను పట్టించుకోని... | డా॥ సామల రమేష్‌బాబు | 34 |
| **యాత్రా సాహిత్యం** | ఆమె లేఖలు | డా॥ కాళిదాసు పురుషోత్తం | 44 |
| **పిట్టచూపు :** | ఈశాన్యంలో శాంతికోసం.. | చలసాని నరేంద్ర | 47 |
| **పుస్తక సమీక్షలు:** | | ఎం.వి.శాస్త్రి | 49 |
| **గ్రంథాలయం** | | | 50 |

| | | | |
|---|---|---|---|
| **కథానిక :** | కోణం | సి.వి.కృష్ణయ్య | 20 |
| **నవల :** | జగమునేలిన తెలుగు- 7 | డి.పి.అనూరాధ | 29 |
| **ధారావాహికలు :** | సొతంత్రకాల సదువులు-10 | నంద్యాల నారాయణరెడ్డి | 36 |
| | జోగిని మంజమ్మ ఆత్మకథ-8 | రంగనాథ రామచంద్రరావు | 39 |
| **కవితలు :** | మీరేమంటారు | అరుణ కీర్తిపతాక కరాదుల | 17 |
| | భూమి పుత్రుడు | డా॥ సి.భవానీదేవి | 25 |



| కార్టూన్లు | రేఖాచిత్రాలు | కంప్యూటరీకరణ |
|---|---|---|
| **సరసి** | **పావులూరి చిదంబరేశ్వరరావు** | **లంకె జనార్దన్** |


**'అమ్మనుడి'లో ప్రచురణకై వార్తలు, ఫోటోలు, రచనలను కొందరు వాట్సప్ (WhatsApp) లో పంపుతున్నారు. వాటిని ప్రచురణకు స్వీకరించలేము. దయచేసి కొరియర్‌లో / రిజిస్టర్డ్ పోస్టులో, లేదా editorammanudi@gmail.com కు పంపించండి. - సంపాదకుడు**


రచనలు, ఉత్తరాలు పంపుటకు చిరునామా:
సంపాదకుడు: **అమ్మనుడి**, జి-2, శ్రీ వాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి, మాచవరం,విజయవాడ-520004.
కార్యాలయం : *0866-2439466* సంపాదకుడు : *9848016136* *e-mail* : editorammanudi@gmail.com



రచయితల అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం
# 21 ఫిబ్రవరి 2020
# యునెస్కో ముఖ్య నిర్దేశకురాలు
# శ్రీమతి ఆద్రే అజూలే సందేశం

ఒక్టావియో పాజ్ తన సాహిత్య నోబెల్ బహుమతి స్వీకరణ మహోత్సవం సందర్భంగా అసమానతలను దాటి మనుషులను ఏకం చేసే భాషకున్న శక్తిని గురించి ఇలా అన్నారు : 'మనం దేశాలు అని పిలుచుకునే ఆ భూభాగాలకు రాజకీయంగా, చారిత్రకంగా రూపాన్నిచ్చిన ఘనత భాషలదే' అని. ఈ 22వ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం, భాషలకు అంకితం చేసుకున్న రోజు, అన్ని భేషజాలను దాటి మనుషులను ఏకం చేసే మాతృభాషలకున్న సత్తాను యునెస్కో నొక్కి చెప్పాలనుకుంటోంది. తమ భాషీయులను దగ్గరకు చేర్చి, కలిసి పంచుకొని బ్రతికే అవకాశాలాను అందిస్తూ, మాతృభాషలు సామాజిక కలుపుగోలుతనాన్ని, సృజనను, కల్పనను పెంపొదిస్తాయి. అంతటితో ఆగక మాతృభాషలు సామాజిక వైవిధ్యానికి ఊపిరి పోసి, ప్రపంచ శాంతికి వనరులుగా పని చేస్తాయి. ఇంకా, మాతృభాషలు అందరికీ నాణ్యమైన విద్యను అందించే మన యునెస్కో ప్రయత్నానికి వెన్నుదన్నుగా ఉంటాయి. నిజానికి మాతృభాష కాని భాషలో విద్యాభ్యాసం ఆ వ్యక్తి చదువుకు అడ్డంకిగా మారి, అసమానతలను పెంచుతుందని యునెస్కో చేసిన అనేక అధ్యయనాలు నిరూపించాయి. అయినప్పటికీ, అంచనాల ప్రకారం 40% ప్రపంచ జనాభా తమ మాతృభాష కాని భాషలో చదువుకుంటోంది. మాతృభాషా మాధ్యమంలో ఉన్న ద్విభాషా లేక బహుభాషా విద్యావిధానం ఆ విద్యార్థి నేర్చుకునే క్రమాన్ని మరింత ఆసక్తిదాయకంగా చేయడమే కాకుండా, ఆ విద్యార్థి చుట్టూ ఉన్న ప్రజలతో అవగాహనను, సంభాషణలను పెంచుతుంది.

2020 అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కోసం యునెస్కో ఎంచుకున్న అంశం - ఎల్లలు లేని భాషలు. ఈ అంశాన్ని ఎంచుకుని యునెస్కో అందరి దృష్టిని అన్ని భాషలకు ఉన్న అంతర్సంప్రదాయ సంవాదాల ద్వారా శాంతిని స్థాపించగల సత్తా వైపుకు ఆకర్షించాలనుకుంటోంది. ప్రపంచవ్యాప్తంగా, సరిహద్దులకు(ఎల్లలు) అతీతంగా భాషలు తమ భాషీయులను దగ్గర చేస్తాయి. ఒకే మాతృభాష కలిగిన వేరు వేరు ప్రాంతాల వారు సరిహద్దులు దాటి ఏకమవడం వలన సరిహద్దులు అడ్డంకులుగా కాక, మనుషులను కలిపే వారధులుగా మారిపోతున్నాయి.

12 నుండి 15 లక్షల మంది మాట్లాడే స్వహిలి భాష ప్రపంచంలో సరిహద్దులకు అతీతంగా మాట్లాడే భాషలలో ఒకటి. స్వహిలి భాష ఆఫ్రికా దక్షిణ ప్రాంత భాషల నుండి, అరబ్బు దేశాల భాషల నుండి, ఐరోపా, భారత భాషల నుండి ప్రభావితమై, ఆయా భాషల పదాలను, స్వభావాన్ని తనలో ఇముడ్చుకుంది. స్వహిలి తాంజానియా దేశంలో అధికార మరియు జాతీయ భాష, కెన్యా ఇంకా కాంగో దేశాలలో జాతీయ భాష. స్వహిలి భాష బురుండి, ఉత్తర మొజాంబిక్, యుగాండా, రువాండా, దక్షిణ సొమాలియా ప్రాంతాలలో విరివిగా మాట్లాడబడే భాష. ఆ ప్రాంతాలలో ఇదే ముఖ్యమైన భాష. కొంత తక్కువ స్థాయిలో మలావి, దక్షిణ సూడాన్, జాంబియా దేశాలలో వినిపిస్తుంది కూడా.

సరిహద్దులకు అతీతమైన భాషలు ఆ ప్రాంతాల సాంస్కృతిక వైవిధ్యానికి అద్దం పడతాయి. లాటిన్ అమెరికాకున్న సంపదల్లో ఈ ఎల్లలు లేని భాషలు ముఖ్యమైనవి. ఉదాహరణకు, ప్రాచీన ఇంకా సామ్రాజ్య భాష క్వెచువా ఒక దేశీయ భాషా కుటుంబంగా వికసించింది. నేడు అర్జెంటీనా, బొలీవియా, చిలీ, కొలంబియా, ఈక్వేడర్, పెరూ దేశాలలో కోటి మంది ప్రజలకు మాతృభాష ఈ భాషా కుటుంబానికి చెందినదే. వారి సంస్కృతి- సాంప్రదాయాలలో కనిపించే భిన్నత్వంలో ఏకత్వానికి ఈ భాషలు మాత్రమే కారణం.

వాస్సిలిస్ అలెక్సాకిస్ తన పుస్తకం లా లాంగ్ మటెర్నెల్ లో ఒక విషయాన్ని అంటాడు కదా, "అన్ని భాషలు మనకు నేర్పించేది ఒకటే. మన మూలాలు దాదాపుగా అంతటా ఉన్నాయి అని" మాతృభాషలు సాంస్కృతిక-సామాజిక-రాజకీయ వైవిధ్యానికీ! ప్రపంచ శాంతికీ కావాల్సిన వనరులు కనుక మనం వాటిని కాపాడాలి. ముఖ్యంగా దేశీయ భాషలను. ఈ సందర్భంలోనే, యునెస్కో 2019 సంవత్సరాన్ని దేశీయభాషల సంవత్సరంగా ప్రకటించి ఆచరించింది. మన ప్రపంచంలోని వైవిధ్యతను కాపాడటం చాలా అవసరం. ప్రపంచ సముదాయ దృష్టిని దేశీయ భాషల వైపుకు తీసుకువెళ్ళే అవకాశం ఈ దేశీయభాషల సంవత్సర ఆచరణ ద్వారా కలిగింది.

ఈ సంవత్సరం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ ఆచరణ ఒక కొత్త అధ్యాయానికి నాంది కాబోతోంది.

యునెస్కో ప్యారిస్ నగరం(యునెస్కో ప్రధాన కేంద్రం)లో పలు రౌండ్-టేబుల్ సమావేశాలు నిర్వహించి సరిహద్దులకు అతీతంగా మాట్లాడే భాషల ద్వారా, మాతృభాషల ద్వారా సుస్థిర అభివృద్ధిని ఎలా సాధించ గలమోనన్న విషయమై చర్చలు చేయనున్నాము.

యునెస్కో ప్రపంచవ్యాపితంగా ఉన్న ప్రతి ఒక్కరినీ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని మానవభాషల సంపదని కొనియాడుతూ సంబరాలు జరుపుకోవాలని కోరుకుంటోంది.

– ఆద్రే అజూలే.

ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు
9866128846

# తెలుగు రాష్ట్రాలలో ఆంగ్ల మాధ్యమం
# పుండు ఒకచోటా మందు మరొక చోటా?!

తెలుగు రాష్ట్రాలలో కేజీ టూ పీజీ ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టడానికి రాష్ట్రప్రభుత్వాలు చూపిస్తున్న ప్రధాన కారణం బడుగు వర్గాలవారు ఆంగ్లమాధ్యమ విద్యను కోరు కుంటున్నారనీ, ఐతే వారికి ప్రైవేటు – కార్పోరేటు స్కూళ్లల్లో చేరి ఇంగ్లీషు మాధ్యమ విద్యను నేర్చుకునే వనరులు లేవు కాబట్టి ప్రభుత్వ బడుల్లోనే ఆంగ్లమాధ్యమ విద్యను అందించాలని నిర్ణయించాం అంటున్నాయి. ఆంగ్ల మాధ్య మాన్ని ప్రవేశపెట్టే ముందు అందరి అభిప్రాయమూ తీసుకున్నామనీ ఆ పైనే ఈ నిర్ణయమనీ తేల్చి చెబుతున్నాయి. ఐతే ఈ మధ్య తెలం గాణ సామాజిక అభివృద్ధి నివేదిక–2017, భాగం–3 ఒకటి అంత ర్జాలంలో దొరుకుతోంది. అది చదివి దాన్ని విశ్లేషించితే రాష్ట్రంలో కేజీ టూ పీజీ ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడానికి ఈ రాష్ట్రప్రభుత్వం చూపే కారణాలు ఎంతవరకూ సమంజసమో తెలుస్తుంది.

తెలంగాణాలో, పాఠశాల విద్యారంగంలో ప్రభుత్వ బడుల్లో చదివేవారి శాతం 42.54 కాగా, ప్రైవేటు- కార్పోరేటు స్కూళ్లల్లో 54.44 శాతంమంది చదువుతుండగా, మిగిలిన 2.2% మంది మాత్రం ప్రభుత్వం నుంచి విరాళాలు పొందుతున్న ప్రైవేటు బడుల్లో చదువుతున్నారు. వీరిలో, గ్రామీణ ప్రాంతాలలో 53.9% శాతం మంది ఇంకా ప్రభుత్వ బడుల్లోనే చదువుతున్నారు. కానీ పట్టణాల్లో మాత్రమే 78% వరకూ ప్రైవేటు కార్పోరేటు బడుల్లో చదువుతున్నారు (చూ. జే. జయరంజన్, ఏస్పెక్ట్స్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ తెలంగాణ. తెలంగాణా ప్రభుత్వ గణాంకాలు, 2014).

ఇంకా ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, షెడ్యూలు తెగలవారిలో 65%, షెడ్యూలు కులాలవారిలో 50.5% మందీ, ఇతర వెనుకబడిన కులాలవారిలో 37.9% మందీ మిగిలిన కులాల వారిలో 25% మంది మాత్రమే ప్రభుత్వ బడుల్లో చదువుతున్నారు. అంటే ప్రైవేటు–కార్పోరేటు స్కూళ్లల్లో చదివేవారిలో షెడ్యూలు తెగలకు చెందినవారిని మినహాయించి చూస్తే మిగిలిన అన్ని కులాలకు చెందినవారిలో 50% వరకూ ఉన్నట్లు తెలుస్తోంది.

| సామాజిక వర్గం | విద్యాసంస్థల యాజమాన్యం | | | | |
|---|---|---|---|---|---|
| | ప్రభుత్వం % | ప్రభుత్వ విరాళాలు పొందిన ప్రైవేటు బడులు % | ప్రభుత్వ విరాళాలు పొందని ప్రైవేటు–కార్పోరేట్ బడులు % | యాజమాన్య వివరాలు తెలియని బడులు % | మొత్తం % |
| షె.తె. | 65.1 | 2.7 | 32.2 | 0 | 100 |
| షె.కు. | 50.5 | 4.2 | 45.3 | 0 | 100 |
| ఇ.వె.వ. | 37.9 | 3.3 | 58.8 | 0 | 100 |
| ఇ.వ. | 25.0 | 2.0 | 72.6 | 0.4 | 100 |
| మొత్తం | 39.1 | 3.2 | 57.2 | 0.1 | 100 |

వీళ్లు ప్రైవేటు స్కూళ్లలో చేరడానికి చూపించిన కారణాలను పరిశీలించగా, 34% మంది **ప్రైవేటు బడుల్లో మంచి బడి-వాతావరణం ఉంటుందని** చెప్పడం విశేషం. ఇంకొక 25% మంది ప్రభుత్వ బడుల్లో చదువు సరిగా సాగదని చెప్పడం ఇంకా విశేషమే. మిగిలినవారిలో 9% మందికి ప్రభుత్వ బడుల్లో ప్రవేశం దొరకక ప్రైవేటు స్కూల్లో చదువుతున్నామని చెప్పగా, 6% మంది ప్రభుత్వ పాఠశాలలు తమకు దగ్గరలో లేనందువలన ప్రైవేటు స్కూల్లో చేరామని చెప్పారు. అయితే 25% మాత్రం తమకు ఆంగ్ల మాధ్యమం కారణంగా ప్రైవేటు స్కూల్లో చేరటం జరిగిందని చెప్పారు. అంటే, ఆంగ్లమాధ్యమం కావాలని కోరి చదువుతున్నవారు 25% మాత్రమే. ఇంకోరకంగా చెప్పాలంటే **ప్రైవేటు బడుల్లో మంచి బడి వాతావరణం ఉంటుందని (34%), ప్రభుత్వ బడుల్లో చదువు సరిగా**

వెన్నెలకంటి రామారావు
9550367536

# 'భాషా'వాణిజ్యమైనా పాలకుల్ని మేల్కొల్పగలదా?!

***'ఎవరికి తెలియదో అతనికి తెలుసు. ఎవరికి తెలుసో అతనికి తెలియదు. బాగా తెలిసినవారు తెలుసుకోలేదు. బాగా తెలియని వారు తెలుసుకుంటున్నారు...' (కేనోపనిషత్తు)***

*ఎవరికి భాష తెలియదో వారికి ఆ భాషా వ్యవహారాల నుంచి ఏం సాధించవచ్చో తెలుసు. అదే సమయంలో ఎవరికి భాష తెలుసో వారికి ఆ భాషల నుంచి ఏం సాధించవచ్చో తెలియదు...బాగా తెలిసినవారుగా పేరున్న అగ్రవర్ణాలవారు మాతృభాషా ప్రయోజనాల గురించి తెలుసుకోలేని స్థితికి వెళ్లారు...బాగా తెలుసుకోలేనివారుగా అపవాదు మోస్తున్న బడుగు ప్రజలు ప్రస్తుతం నైపుణ్యంగల మాతృభాషా వ్యవహర్తలుగా, సాహిత్య సాంస్కృతిక వారసులుగా మారుతున్నారు. భాషా విధానం విషయంలో కేంద్ర రాష్ట్ర పాలకుల వైఖరి పరస్పర విరుద్ధంగా ఉండగా, క్షేత్రస్థాయి వాస్తవ విషయాలకు విరుద్ధంగా విశ్వాసాలు, ఉద్వేగాలపై ఆధారపడి ప్రజాభిప్రాయం రూపొందుతున్న నేటి పోస్ట్ ట్రూత్ (సత్యానంతర) యుగంలో శాస్త్రీయమైన మాతృభాషా విధానం ఒక పరిహాసంగా మారింది.*

అభివృద్ధి అంటే డబ్బు, సంపద సమీకరణ మాత్రమేనన్న అవగాహన ప్రజల్లో ప్రబలిన చారిత్రక సందర్భంలో ఈ దేశ అగ్ర వర్ణాలు సమకాలీన కార్పొరేట్ శక్తుల వాణిజ్య అవసరాలకు తగ్గట్టుగా ఇంగ్లీషు మాధ్యమాన్ని, విద్యను సంపద సమీకరణ సాధనంగా చేపట్టారు. డబ్బు సంపాదనలో ఆ కుల సమూహాలు విజయవంత మైనప్పటికీ, సామాజిక సంస్కారంలో వలస స్వభావాన్ని, ఫ్యాషన్ పేరుతో అరాచకత్వాన్ని పుణికిపుచ్చుకున్నాయి. వాళ్ళు సంపదపరంగా విజయవంతమైనప్పటికీ, బుద్ధి వికాసపరంగా పరాజితు లయ్యారు. అదే సమయంలో గత సమాజాల్లో అదనపు ఆర్థిక అణచి వేతలో భాగంగా బడుగు, దళిత సమూహాలకు విద్య అందుబాటులో లేకపోవడం ఎలా కొనసాగిందో, ఈనాడు నాణ్యమైన ఇంగ్లీషు విద్య అలానే వారికి అందుబాటులోకి రాకపోవడం వాస్తవం. దాంతో సంపద రీత్యా వారు కొంత వెనకంజ వేసినప్పటికీ, గత్యంతరం లేక స్థానిక, మాతృభాషల్లో ప్రావీణ్యం సంపాదించడంతో సమకాలీన సాహిత్య, సాంస్కృతిక వారధులుగా నిలిచారు. అగ్రవర్ణాల బాటలోనే ఆంగ్ల భాషా ఆరాధకులుగా మారిన బడుగు బలహీన వర్గాల వారు కొంత సంపన్నులైనప్పటికీ, మేధో వైకల్యానికి గురయ్యారు. వర్గ, వివిధ రకాల అస్తిత్వ అసమానతలతో కూడిన సమాజంలో భాష కూడా ఒక అసమానతల సాధనంగా మారింది. కుల వ్యవస్థ దొంతరలలో నలిగిపోతున్న జనం... అగ్రవర్ణాల (వర్గాల) పిల్లల వలె తమ పిల్లలూ 'వృద్ధి' లోకి వచ్చేందుకు ఆశపడి, నాసిరకం ప్రమాణాలతో నడిచే ఇంగ్లీషు మాధ్యమ పాఠశాలల్లో అనివార్యంగా చదివిస్తున్నారు. లక్షల రూపాయల ఖర్చుతో ఉన్నత ప్రమాణాలున్న స్కూళ్ళల్లో చదివే అగ్రవర్ణాల పిల్లలు, స్తోమత కరువై నాసిరకం ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో చదువుకున్న వెనుకబడిన వర్ణాల (వర్గాల) పిల్లలకున్న కారణాలు భిన్నమైనవే అయినప్పటికీ భాషా విధానంలోని లోపాలు వారి వ్యక్తిత్వ, మేధో వికాసాలకు విఘాతం కలిగిస్తున్నాయని అనేక అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. అయినప్పటికీ ఈ దేశ పాలకులు సత్యానంతర ఓటు బ్యాంకు రాజకీయాల నేపథ్యంలో అశాస్త్రీయ భాషా విధానాలను రూపొందిస్తున్నారు లేకపోతే అమలుకు నోచుకోని మాతృభాషా చట్టాలతో, కార్పొరేట్ విద్యాసంస్థల ప్రయోజనాలకు, స్వీయ ప్రలోభాలకు తలవొగ్గి భావి తరాలను బలిచేస్తున్నారు.

భాషోద్యమకారుల, భాషా శాస్త్రవేత్తల హెచ్చరికలను పెడ చెవిన పెట్టి, రెండు తెలుగు రాష్ట్రాల పాలకులు ప్రాథమిక విద్య నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన విద్యా ముసాయిదా విధానం ప్రకారం ఎనిమిదో తరగతి వరకు మాతృభాషా మాధ్యమంలో చదువులు చెప్పాలి. ఆ తర్వాత 12 వ తరగతి వరకూ మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయవచ్చు. అయితే విజ్ఞాన శాస్త్రాల విషయంలో సాంకేతిక పదాలను సమాంతరంగా ఆంగ్లభాషలో 9వ తరగతి నుంచి పరిచయం చేయాల్సి ఉంటుంది. భాషా విధానం అమలు విషయంలో కేంద్ర, రాష్ట్ర విధానాలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. ఈ మధ్యకాలంలో ఫెడరల్ విధానాలను నీరుగార్చి, కేంద్రీకృత ఆర్థిక, రాజకీయ, భాషా విధానాల వైపు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేయడం, దేశం ఎదుర్కొంటున్న సామాజి కార్థిక - పర్యావరణ సంక్షోభానికి పరిష్కారంగా పాలకులు ముందుకు తెస్తున్నారు. జీఎస్టీ, సీఏఏ తదితర రాజకీయార్థిక చట్ట సవరణల్లో ఆ పరిస్థితి కనపడుతోంది. ఈ నేపథ్యంలో భాషా విధానం కూడా కేంద్ర, రాష్ట్ర రాజకీయాల రంగును పులుముకోబోతోంది.

ప్రపంచం గ్లోబల్ డిజిటల్ విలేజ్‌గా మారిన సందర్భంలో (ప్రపంచీకరణ) ఇంగ్లీషుభాష నేర్చుకోవడంపట్ల అంతర్జాతీయ స్థాయిలో అనివార్యంగా ఆసక్తి పెరిగింది లేదా ప్రలోభపెట్టిందనడాన్ని కాదనలేము. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు అనుబంధంగా ఉండాల్సిన

ఆచార్య పులికొండ సుబ్బాచారి
9440493604

# తెలుగు గ్రంథపరిష్కరణలో కంప్యూటర్ సాంకేతికత

ఏ కోణంలో ఆలోచించినా తెలుగు భాషకి సంబంధించి కంప్యూటర్ వినియోగం ఇటీవలే అని చెప్పాలి. ఇప్పుడు కూడా నూటికి తొంబైమంది కంప్యూటర్ ని టైపు యంత్రానికి ప్రత్యామ్నాయంగానే వినియోగిస్తున్నారు. కాని గడచిన మూడు దశాబ్దాలతో పోలిస్తే ఎంతో పరిణామం జరిగింది. విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ కూడా లేనప్పుడు డాస్ మాత్రమే వినియోగి స్తున్నప్పుడు అంటే గ్రాఫిక్ యూజర్ ఇంటర్ ఫేస్ అనేది కూడా లేనప్పుడు కూడా డాస్ మీద ఒకటి రెండు ఫాంటులను మాత్రమే వినియోగించే దశలో కూడా వర్డ్‌స్టార్ వంటి సాఫ్ట్‌వేర్ పైన తెలుగును టైపింగ్ కి వినియోగించేవారు. ఇది 1980 దశకం నాటి మాట. కనీసం ఒక పది సంవత్సరాల క్రితం కూడా కంప్యూటర్ పని అందుబాటులో ఉన్నప్పుడు కూడా తెలుగు సిద్ధాంత గ్రంథాలను చేతి రాతతో కాని లేదా మాన్యువల్ టైపింగ్ చేయించి కాని సమర్పించే దశ ఉంది. ఇక ఇప్పటికి నూటికి నూరు శాతం అభ్యర్థులు విశ్వవిద్యాలయాలలో వారి సిద్ధాంత గ్రంథాలను కంప్యూటర్ ద్వారానే డిటిపి చేయించి సమర్పిస్తున్నారు. మరొక కోణంలో చెబితే గ్రంథ ప్రచురణ అనేది లెటర్ ప్రెస్‌ని దాటి ఆఫ్‌సెట్ ప్రెస్ యుగంలోనికి వచ్చింది కూడా 1970-80 దశాబ్దాల మధ్యనే అని చెప్పాలి. ఇకపోతే ఈనాడు లెటర్ ప్రెస్‌లు అనేవి లేనేలేవు. గ్రంథాల ముద్రణ అంతా డిటిపి అంటే కంప్యూటర్ సహాయం ద్వారానే జరుగుతూ ఉంది.

ఇక్కడ గమనించవలసిన విషయం ఏమంటే. నేటికీ తెలుగు వినియోగం ఏమేరకు కంప్యూటర్ లో ఉంది అని వెదికితే కేవలం ప్రచురణ రంగం కోసమే తెలుగు వినియోగం తొంబై శాతం ఉంది అని కచ్చితంగా చెప్పవచ్చు. ఇక్కడ ప్రచురణ రంగం అంటే కేవలం పుస్తకాల ప్రచురణకు మాత్రమే కాదు. కాని పత్రికల ప్రచురణ కూడా ఈ రంగంలోనికే చేరుతుంది.

తెల్లవారి ఉదయం అయ్యేసరికే కనీసం అన్నీ కలిపితే 50 లక్షల ప్రతుల వరకు తెలుగు దినపత్రికలు అచ్చు అవుతూ ఉన్నట్లు సమాచారం ఉంది. ఇవికాక వార పత్రికలు మాస పత్రికలు కూడా ఉన్నా వాటి పరిమాణం దినపత్రికలతో పోలిస్తే ఒక పదిశాతం అని చెప్పవచ్చు. తర్వాత ఈ దిన పత్రికలు ప్రతిదీ ఇంటర్‌నెట్‌లో టెక్స్‌ట్ రూపంలోను పిడిఎఫ్ రూపంలోనూ (portable document formate అంటే చిత్రం రూపంలో ఉంటుంది. టెక్స్‌ట్‌ని కాపీ చేయలేము.

కంప్యూటర్ వినియోగం ఈ రంగంలో ఇలా చాలా విస్తృత రూపంలో ఉంది. అంటే తెలుగు భాషకు కంప్యూటర్ ని వినియోగించడం అనేది తొంబై శాతం ఇలా గ్రంథ ప్రచురణ పత్రికా ప్రచురణకే పరిమితం అయిందని చెప్పాలి. గ్రంథ ప్రచురణ రంగంలో ఆధునికత ఇలా ఉండగా గ్రంథ పరిష్కరణ అనేది నేటి గ్రంథాలకు సంబంధించి ఉండదు. అది ప్రాచీన భాషకు ప్రాచీన గ్రంథాలకే పరిమితం అవుతుంది. ఇక మిగతా పదిశాతం కంప్యూటర్ వినియోగం అనేది చాలా పరిణతమైన సాంకేతికత కలిగిన పనులకు వినియోగిస్తున్నారు. ఆ సాంకేతిక అంశాలు ఎలా ఉన్నాయో చూద్దాం.

ఇంటర్ నెట్ లో తెలుగుకే కాదు ఇతర భారతీయ భాషలు అన్నింటి వినియోగంలో ఫాంటులు వినియోగం చాలా చిక్కు సమస్యగా ఉండేది. ఇంగ్లీషు ఫాంటులు ఏదేశంలోనైనా ఎక్కడైనా వారికి దొరుకుతాయి. ఒక చోటినుండి పంపిన సమాచారం అదే ఫాంటు వేరే చోట లేకపోతే అవతలి వారికి అది కనిపించదు. కాని తెలుగు ఫాంటులు అలా కాదు ఇక్కడ ఉన్న ఫాంటులు అంటే ఇక్కడ ఒక కంప్యూటర్ వాడే ఫాంటు వేరే చోట ఉండదు. నెట్ లో అందరికీ అందుబాటులో ఉండే ఫాంటులు రావడానికి చాలా కాలం పట్టింది. మొదటిలో డైనమిక్ ఫాంటులు ఉండేవి. లేదా ఫైలుతోపాటు ఫాంటును కూడా పంపవలసి వచ్చేది. కాని నేడు యూనికోడ్ ఫాంటులు వచ్చిన తర్వాత తెలుగు ఫాంటులు కనీసం రెండు మూడు అయినా మనం కొనే కంప్యూటర్లు అన్నీ అందిస్తున్నాయి. విండోస్, లైనక్స్, ఐమ్యాక్ కాని లేదా ఏండ్రాయిడ్, ఐఫోన్ అయినా సరే ప్రపంచ వ్యాప్తంగా కొనే ఏ కంప్యూటర్ అయినా లేదా స్మార్ట్ ఫోన్ అయినా సరే కనీసం రెండు తెలుగు ఫాంటులు లేదా 20 భారతీయ భాషలకు రెండు ఫాంటులను ఇవి అన్నీ అందిస్తున్నాయి. కాబట్టి తెలుగులో సమాచార వినియోగం లేఖల రూపంలో చిరుసందేశాల (sms) రూపంలో పంపడం నేడు పూర్తిగా సాధ్యం అవుతూ ఉంది.

ఈ రకంగా ప్రాథమికంగా కంప్యూటర్ లో తెలుగు వినియోగం సమాచార మార్పిడికి వాడుకుంటున్నారు. అదెలా అంటే ఈమెయిల్ పంపడానికి నేడు దేశంలోపల మన దేశంనుండి వెలుపలకు చాలా బాగా విస్తృతంగా వినియోగిస్తున్నారు.

విద్యావంతులైన వారు నగరాలలోనే కాదు గ్రామాలలో నివసించేవారు కూడా వారి పిల్లలు దేశంలోని వేరు వేరు ప్రాంతాలలో ఉన్నవారు విదేశాలలో ఉన్నవారు కూడా పాతకాలంలో లాగా ఉత్తరాలు రాయడానికి బదులు నేడు ఈ మెయిల్ ద్వారా సమాచారాన్ని చాలా విస్తృతంగా బట్వాడా చేస్తున్నారు. చదువు రాని వారు కాని లేదా కంప్యూటర్ అక్షరాస్యత (digital or computer literacy) లేని వారు కూడా వారికి దగ్గరలో ఉన్న ఇంటర్ నెట్ దుకాణాలకు పోయి వారి పిల్లలకు ఈమెయిల్ ఉత్తరాలు పంపగలుగుతున్నారు. ఇది సాంకేతిక వినియోగంలో చాలా ప్రాథమికమైంది. ఇక ఉన్నత స్థాయిలో ఎలా ఉందో చూద్దాం.

ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి
9848123655

# పడమటి గాలితో నివురు తొలగిన తెలుగు భాషాసాహిత్య సంపద

భారతదేశం సకల సంపదల గని. చుట్టూ ఆవరించిన సముద్రజల సంపద, భూ భాగం అంతా విస్తరించిన నదీ నదాలు, ఎడారులు, అడవులు, కొండలు అన్నింటా అందుబాటయిన సంపద, భూ భాగంలోపల విస్తృతమైన అద్భుత ఖనిజ సంపదతోబాటున్న బంగారం నిల్వలు, నల్ల బంగారం ఇలా చెప్పుకుంటూ వుంటే మనకు లేనిదేముంది. అన్ని అమరినా సరిగా వినియోగించుకోలేని అవిద్య, అజ్ఞానం ప్రపంచ దేశాల అభివృద్ధికి దూరం చేసింది. దీన్ని ఆసరాగా చేసుకున్న వర్గాలన్నీ బలహీనులపై బలవంతుల ఆధిపత్యం, వర్గభేదం, వర్ణకాలుష్యం అన్న అథఃపాతాళానికి తీసుకువెళ్లాయి.

దీన్ని ఆసరాగా, అలుసుగా తీసుకున్న ఇతర దేశాలు మనపై దండెత్తి మన సంపదను, ఆస్థిపాస్తులను, స్థిర, చర సంపదలన్నీ యధేచ్ఛగా దోచాయన్నది జగమెరిగిన వాస్తవం. విస్తరించిన జనాభా ఉన్నా ఐక్యత లేనందువల్ల రకరకాల దోపిడీకి గురి అయ్యాయన్నది స్తవముకాని వాస్తవం.

ఈ నేపధ్యంలో అన్ని దేశాల దాడుల అనంతరం పాశ్చాత్య దేశాలు వర్తకం పేర మన దేశంలో అడుగుపెట్టి అరాచకాలు, అన్యాయాలు, అక్రమాలు చేశారన్నది అందరికీ తెలిసిన విషయమే. అయినా వాళ్లకోసం, మనదేశంలో మనమే కూలీలుగా మారి వాళ్లను మోశామన్నది, అన్నీ భరించామన్నదీ అక్షరాక్షర సత్యం. ఈ క్రమంలో జరిగిన పాలక ప్రభావం పాలితులపై అన్ని రంగాల్లో విస్తరించి విద్య, వైద్య మత పరమైన రంగాల్లో నిలబడి వేళ్లూనుకుంది. ఒకరకంగా రాజకీయంగా పాలక దోపిడీలో భాగంగా దేశీయ పరమైన వర్ణ, లింగ అసమానతలు, అమానవీయ అకృత్య జీవన వేదాలన్నీ బహిరంగ భూమికకు నేపధ్యాలయ్యాయి. ఈ పరిస్థితుల్లో మత వ్యవస్థ పాశ్చాత్య సంస్కృతీ సంప్రదాయిక కట్టుబాట్లు మనకు సరికొత్త పుంతలతో ఆవిష్కృతం అయ్యాయి. కొత్తొక వింత పాతొక రోతలా భారతీయులు అన్ని వ్యవస్థలనూ ఆదరించే సహృదయ సజ్జన సుమనస్కులు. అందువల్ల దిగుమతి అయ్యే మత వ్యవస్థలన్నీ మనకు ఆసక్తితోపాటు ఆనందంగా ఆచరించే అలవాటుగా చేసుకోవడం జరిగింది. ఈ స్థితిలో పాశ్చాత్య దేశాలు వాణిజ్యంతో పాటు వారి మత వ్యవస్థను దేశీయులు చూసి ఆకర్షితులు కావడం జరిగింది.

ఒక వైపు వర్తక వాణిజ్య వ్యాపారంతోపాటు మన దేశీయ భాషా సంస్కృతిని, సాహిత్య సంపదను విని ఆకర్షితులయిన పాశ్చాత్య అధికారులు, మత పెద్దలు దేశీయ సాహిత్యం నేర్చుకోవడం, అది నేర్పించడం అనే క్రమంలో ముందుకు సాగారు. ఈ స్థితిలో తొలిగా మన భాషలు నేర్చారు దానిని ఒక క్రమంలో ఉంచడానికి కోశ వ్యాకరణాలు తయారు చేశారు. నిజానికి ఈ విధమైన సాహిత్య విజ్ఞాన విధాన విధులన్నీ వ్యాపారంలో భాగంగా వేయలేదు. అది మత పరమైన ఆచార సంప్రదాయాలకూ ఏ మాత్రమూ సబంధం లేకుండా కేవలం భాషా విజ్ఞాన వెలికితీతకు సంబంధిగా తొలి నాళ్లలో చేసిన కృషి మరువలేనిది. ఆ విధంగా వెలికితీసి, చికిలీపట్టి, నగిషీ చేసిన కోశ వ్యాకరణాలు, అసూర్యం పశ్యలుగా ఉన్న కావ్య సంపద, తాళపత్రాల్లో సమస్థమూ నిక్షిప్తమై అందరికీ అందుబాటుకాని సర్వ సాహిత్యాన్ని అచ్చుకు సిద్ధం చేసిన పాశ్యాత్య ప్రభుత్వ అధికారగణం, వాళ్లకు తోడుగా ఉన్న మత పెద్దల సహకారం మన భాషా సాహిత్యం నేడు కళ్ల జూసే పరిస్థితి అవకాశం వచ్చింది. ఇది తరతరాలకు నిలబడి అచ్చుకు నోచుకుని ఆనందించే అవకాశం కలిగించిన బెంజమిన్ షూల్జ్, క్రేన్, మోరిస్, కల్నల్ మెకంజీ, ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్, కాంబెల్, విలియం కేరీ, బిషప్ కాల్డ్వెల్ తదితరుల కృషి విజ్ఞానం వరుస క్రమంలో అందించే లక్ష్యంతో ఈ వ్యాస పరంపర ప్రారంభించడం జరిగింది.

ఇందులో చాల వరకు చారిత్రక, సామాజిక, మత పరమైన అంశాలు కూడా వస్తాయి. వాటితోపాటు ఆనాటి దేశీయ విదేశీయుల విద్యా విధానం, భాషా సంస్కరణలు, అనువాద విధానాలు కనిష్టి చోటు చేసుకుంటాయి. యధా విధిని మన అమ్మనుడి పాఠకులు ఆదరిస్తారని, సూచనలు, సలహాలు సహృదయంతో ఎప్పుడూ స్వీకరించడానికి సిద్ధమని వినయంగా తెలియజేస్తున్నాము. ఆధారాలతో మంచి సలహాలిచ్చి తోడ్పడగలరని విశ్వసిస్తున్నాము.

•••

డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి
99639 17187

# మాతృభాషా మాధ్యమ చట్టాలు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంగ్లీషు మీడియం పూర్తిగా అమలు చేయబోతున్న నేపథ్యంలో ఈ అంశంపై వివిధ రకాలుగా చర్చ సాగుతోంది.**

సమకాలీన పరిస్థితులు, వాటి ప్రభావాల వల్ల ఎవరి అభిప్రాయాలు వారికి ఉండవచ్చు. రాజ్యాంగపరంగా , రాజ్యంగ స్ఫూర్తితో ఇప్పటికే అమలులో ఉన్న చట్టాలు ఈ విషయమై ఏమి చెబుతున్నాయనేది కూడా ఈ సందర్భంలో పరిశీలించాల్సిన అంశం.

భారత రాజ్యాంగం ఆర్టికల్ – 21 ప్రకారం రాజ్యం ఆరు నుంచి పద్నాలుగు సంవత్సరాల లోపు గల బాల బాలికలకు నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలని తెలుపుతుంది.

రాజ్యంగంలోని పదిహేడవ భాగం మొత్తం అధికార భాషా సంబంధిత అంశాలను వివరిస్తుంది.

ఇందులో..

ఆర్టికల్ 343, 344 లలో రాజ్యాంగం అమలులోకి వచ్చిన అనంతరం 15 సంవత్సరాలు ఇంగ్లీషు అధికారిక భాషగా కొనసాగుతుంది. ఈ క్రమంలోనే అధికారభాషాసంఘం నెలకొల్పి హిందీని అధికార భాషగా ఉపయోగించడానికి సిఫారసులు చేయడం, ఇంగ్లీషు భాషా వినియోగం తగ్గించాలని తెలుపుతుంది.

ఆర్టికల్– 350 ప్రజలు తమ కేంద్ర రాష్ట్ర అధికారుల ముందు తమ సంతాపాలు, బాధలు ఏ భాషలోనైనా రాసి ఇవ్వవచ్చని ఉంది.

350– (ఎ) ప్రకారం బాలబాలికలలకు ప్రతిరాష్ట్రంలోను ప్రాథమిక విద్యను మాతృభాషలోనే అందచేయడానికి అవరమైన చర్యలను చేపట్టాలి.

350 – (బి) ప్రకారం రాష్ట్రపతి భాషా మైనారిటీ లపై అధ్యయనానికి ప్రత్యేక అధికారిని నియమిస్తారు. ఈ ప్రత్యేక అధికారి రాజ్యాంగ ప్రకారం మైనారిటీల భాష అభివృద్ధికి అందించవలసిన రక్షణలు సరిగా అందుతున్నాయో లేదో సరిచూస్తుంది.

అల్పసంఖ్యాక వర్గాల భాషగురించి రాజ్యాంగం లోని ..

ఆర్టికల్ 29(1) ప్రకారం భారతదేశంలో నివసిస్తున్న పౌరులు ఏ వర్గంలో వారైనా వారి విశిష్ట భాష, లిపి లేదా సంస్కృతి ఉన్నట్లయితే దానిని కాపాడుకొనే హక్కు వారికుంటుంది.

ఆర్టికల్ 30(1), (2) ప్రకారం భాషాపరమైన అల్పసంఖ్యాక వర్గీయులు తమకు నచ్చినవిధంగా విద్యాసంస్థలు నెలకొల్పుకొని నిర్వహించుకోవచ్చు. ఆ విద్యా సంస్థలకు ఆర్థిక సహాయం విషయంలో రాజ్యం వివక్ష చూపరాదు అని తెలియచేస్తుంది.

రాజ్యాంగంలోని పై మొత్తం అంశాలను బట్టి ప్రాథమిక విద్య అంటే ఎనిమిదో తరగతి వరకు మాతృభాషలో విద్యపొందే హక్కు కల్పిస్తుంది. అల్ప సంఖ్యాక భాషల హక్కులను సంరక్షణ కోసం రాష్ట్రపతి చర్యలు కూడా తీసుకోవచ్చని తెలియచేస్తుంది. జాతీయ భాషగా ఇంగ్లీషును తగ్గించి హిందీకి ప్రాధాన్యత ఇవ్వాలని వివరిస్తుంది.

విద్య ఉమ్మడి జాబితాలో ఉంది. ఎవరు చట్టం చేయాలన్నా రాజ్యాంగ మౌలిక లక్ష్యాలకనుగుణంగా ఉండాలి. ఇది భావోద్వేగాలకో, జనాభిప్రాయానికో పరిమితమైన అంశంకాదు. ఏ మార్పులు చేయాలన్నా రాజ్యాంగ సవరణ తప్పని సరి అవుతుంది.

ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ రూల్స్, జి.ఓ యస్ నెం :1188 – 10మే 1996 ప్రకారం, సెక్షన్ 48 మీడియం ఇన్‌స్ట్రక్షన్‌లో మాతృభాషలో విద్యాబోధన చేయాలి. అల్ప సంఖ్యాక భాష వారు కనీసం పదిమంది ఉంటే సమాంతరంగా ఒక సెక్షన్ ఏర్పాటు చేయాలని తెలియచేస్తుంది.

ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం( యాక్ట్ నెం 35/ 2009) సెక్షన్ 29(యఫ్) ప్రకారం విద్యార్థుల మాతృభాషలో బోధన ఉండాలని తెలియచేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీసుకొన్న ఇంగ్లీషు మాధ్యమ నిర్ణయం ఇక్కడి అధిక సంఖ్యాకులైన తెలుగుభాష పరిస్థితి సమస్యనెదుర్కొనేలా చేస్తుంది. అల్పసంఖ్యాక భాషలు ఇంక లెక్కలో కూడా ఉండదు.

రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరికి నచ్చిన ధోరణిలో వాళ్ళు భాషల విషయంగా నిర్ణయాలు తీసుకొంటూ వెళితే అనేక భాషలతో కూడిన, సమాఖ్య వ్యవస్థగా సాగుతున్న భారతదేశంలో ఉత్తరోత్తర సంక్లిష్ట సమస్యలు ఎదురవుతాయి. అందుకే ఈ విషయంగా రాజ్యాంగంలో అనేక జాగ్రత్తలు తీసుకొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమిళం, కన్నడ, ఒరియా, ఉర్దూ తదితర భాషామాధ్యమాలలో కూడా ప్రభుత్వం ఆధ్వర్యంలో పాఠశాలలు ప్రస్తుతం నడుస్తున్నాయి. అల్పసంఖ్యాక వర్గాల భాషాహక్కుల ప్రకారం వారికి తమ మాతృభాషలో విద్య పొందే హక్కు ప్రశ్నార్థకంగా మారుతుంది. అనేక ఇతర రాష్ట్రాలలో తెలుగు మాధ్యమ పాఠశాలలు నడుస్తున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో 1956 లో మూడువేల తెలుగు పాఠశాలలు ఉండేవి. 2006 క్రితం వరకు 505 ప్రైమరీ, మిడిల్ పాఠశాలలు , 40 హైస్కూలులు, 35 హయ్యర్ సెకండరీ పాఠశాలలు మొత్తం 580 పాఠశాలలు నడిచేవి. తరువాత కాలంలో తెలుగు మాధ్యమం తొలగిస్తూ కేవలం తమిళం మీడియంలో చదవాలని ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. తెలుగు పాఠశాలలు తమిళ, ఆంగ్లంలోకి మారుతు వచ్చాయి. పరీక్షలు లేకుండా కేవలం ఐచ్చిక అంశంగా తెలుగును చదువుకోండని మాత్రమే అవకాశం ఇస్తున్నారు. తెలుగు మాధ్యమంకోసం అక్కడి తెలుగు భాషా సంఘాలు కోర్టులను ఆశ్రయించారు. ప్రస్తుతం వివాదం కొనసాగుతోంది. దాదాపు మూడు

తిరగమోత

సడ్లపల్లె చిదంబరరెడ్డి
9440073636

# స్థానిక పదజాలమే అమ్మభాష!!

మన మాతృభాష తెలుగే! అందులో సందేహం ఏ మాత్రం లేదు!! అయితే ఆ తెలుగులో చేరుకొన్న సంస్కృత, ఇతర ప్రాంతీయ పదాలే ప్రాథమిక దశలో పిల్లలను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

నేను చాన్నాళ్లుగా నా ఉందూరి భాషలో(స్థానిక పదజాలంతో) రచనలు చేస్తూ, ఇతర్లు రాసిన వాటికి కూడా అదే భాషలో స్పందిస్తూ ఉంటే.... అందరూ నన్నో పురాభావాల పుట్ట అని,మార్పును కోరని మనువాదుల మందలోని జీవి-అని అనుకోవడం... నాతో వాదించడమూ జరిగింది.

వారికి అసలు విషయాన్ని చెప్పడానికే ఈ ప్రయత్నం.

నా వయస్సు 66. నేను గత 40 సంవత్సరాలుగా 50 యేళ్ల వయోజనుల నుండి ఐదు సంవత్సరాల గ్రామీణ పిల్లలు, మూడు సంవత్సరాలు పైబడ్డ ఆంగ్ల మాధ్యమ పిల్లలు, కన్నడం మాతృభాషగా కలిగి బలవంతంగా తెలుగు నేర్చుకొంటున్న ఉన్నత పాఠ పాఠశాల విద్యార్థులకు చదువులు నేర్పిస్తూ...నేను చిన్నప్పుడు చదివిన సమయంలో పడిన ఇబ్బందులనూ గుర్తుంచుకొని.. ఆ పరిధుల్లో చెప్పడానికి ప్రయత్నిస్తాను.

పిల్లలకు విషయ బోధన కనీసం పదవ తరగతిదాకా వారి స్థానిక పదజాలం తోనే ఉండాలి (దానినే మాండలికం, గ్రామీణం, పల్లెటూరి భాష, ఉందూరి భాష...ఇలా రకరకాల పేర్లతో పిలుస్తారు) అలా ఉన్నప్పుడు వారు విషయ గ్రాహకానికి పదాలను కంఠస్తం చేయకుండా సహజ పదాలుగా గుర్తుంచుకొనే అవకాశం ఉంది.

అట్లని ప్రతి మండలానికీ ఒక్కో పాఠ్య పుస్తకం ముద్రించడం సాధ్యమా? పిల్లలని ఇతర ప్రాంత తెలుగు పదాలకు దూరం చేయడం మంచిది కాదు కదా??అని మీరు అడగవచ్చు!!

అన్ని ప్రత్యేక పుస్తకాలు అక్కర లేదు. ఏదో ఒక ప్రాంతం విద్యాధికుడు అతనికి తెలిసిన పదజాలంతో పుస్తకం రాస్తాడు. అది అతనికి తప్పదు. రాయనీయండి.

అతడు రాసిన పుస్తకంలో (1)బర్రె (2)ఆంబోతు (3)పొట్టేడు (4)గడుసరి (5)బాబాయి (6)కొండచిలువ (7)నాగలి (8)రాబందు (9)పాతిక (10)పెందలకడనే (11)మేష్టారు (12)మాపటేల (13)మోటార్ బైకు (14)అలుగు పారు (15)చీనీ కాయ (16)బొప్పాయ (17)చోళ్లు (18)ఉల్లి పాయలు (19)అటక (20)సీతాకోక చిలుక.... మొదలైన పదాలు ఉన్నాయి అనుకొందాము.

పై పదాలను ఏ ప్రాంతంలో ఎలా పిలుస్తారో ఆ పదాల్ని తెలుసుకొని ఆ పదాలతోనే బోధించాలి. పిల్లలు రాసిన ప్రాంతీయ పదాలలో అక్షరదోషాలుంటే సవరించాలి కానీ, వారు రాసిన పదాలను గౌరవించి మార్కులు వేయాలి. రచయిత పుస్తకాల్లో ప్రయోగించిన పదమే ఉండాలని బలవంతంగా వారి నెత్తిన రుద్దడమే

**కాబట్టి మాతృభాష అంటే తెలుగే కానీ సంస్కృత పండితులు, మాబోటి తెలుగు పండితులు గ్రంథాల్లో నేర్చినది మాత్రం కాదని మరోసారి మనవి చేస్తూ....శ్వాస తీసుకొన్నట్టు అసంకల్పితంగా పెదవుల నుండి దాటి వచ్చేది అమ్మభాష!! ఆ భాషలో చదవడం రాయడం వస్తే ఇతర విషయాలూ భాషలూ మనిషికి వొంటబట్టడం పెద్ద సమస్యకాదు.**

ఇక్కడ తెలుగు భాషలో వచ్చిన చిక్కంతా!!

పైన ఉదహరించిన పదాలను నేను నా సొంత ఊరి(మండలం అనికూడా అనవచ్చు) పదాలుగా మారిస్తే (1)ఎనుము (2)కుర్ర (3)పొట్టోడు (4)గట్టోడు (5)చిన్నాన్న (6)దాసరి పాము (7)మడక (8)కాలు బాగం (9)పీతిరి పంత (10)పొద్దున్నే (11) అయ్యవారు (12)పొద్దు పడి/ సాయంత్రం (13)కుటు కుటు మోటార్ (14)మరువ పారు (15)తిత్తుల కాయ (16)పరంగి కాయ (17)రాగులు (18)యర్ర గడ్డలు (19)అట్టువ (20)ముత్యాలమ్మ పురుగు ....

**ఈ విధంగా పదో తరగతిదాకా అయినా బోధిస్తే, కనీసం విద్యార్థులకు తెలుగులో తప్పులు లేకుండా చదవడం వచ్చే అవకాశం ఉంది.**

మీరంతా పదోతరగతి మార్కుల శాతాన్ని చూసి మోస పోతున్నారు. అక్కడ 100% వచ్చిందంటే 30% కిందే లెక్క!! మిగిలినదంతా టార్గెట్ కోసం చెప్పించిన 20 మార్కుల బిట్లూ...పరీక్ష పేపర్లు దిద్దినప్పుడు 25/30 వస్తే, ఫెయిలు చేస్తే మాత్రం యేమి చదివి ఏడుస్తాడని అక్కడొకటి, ఇక్కడొకటి ఇరికించి 35 మార్కులకు జుట్టుపట్టి లాగుతాము!!

10 పాసయిన వారిలో సగం మంది తమ పేర్లను తప్పులు లేకుండా రాయలేక పోతున్నారని చెప్పడానికి సిగ్గుపడుతున్నాను.

8 సంవత్సరాలకు ముందు బియ్యే పాసయి, బి ఈ డీ ముగిస్తూ అందులో భాగంగా శిక్షణ కోసం విద్యార్థులకు పాఠం బోధించడానికి నేను పని చేస్తున్న బడికి కొందరు వచ్చారు.(ఆ పని జిల్లా విద్యా యంత్రాంగం చేస్తుంది)

ఎదురుగా కూర్చొంటే జంకుతో ఇబ్బంది పడతారని, తరగతికి పరిచయం చేసి బయటికి పోయాను. పిరియడ్ ప్లాను చూస్తే అక్షర దోషం లేకుండా ఒక్క వాక్యం కూడా లేక పోవడం గమనించి,గతంలో నేను రాసింది ఇచ్చి దాన్ని అలాగే రాసి ఇవ్వమన్నాను. చూచి రాతలో కూడ వంద తప్పులు. (నా దృష్టిలో భాష ఉన్నది - విషయ పరిజ్ఞానాన్ని బండ్ల కెత్తి వంకలో తోసేద్దాం-తప్పులు లేకుండా రాయడం చదవడానికే) దానికి టిక్కులు కొట్టి సంతకం చేయడం నా చేత కాలేదు!! చివరికి అక్కడ నాతో పాటూ పనిచేసే గ్రేడ్ ॥ తెలుగు ఉపాధ్యాయునికిచ్చి ఆ తతంగ మేదో ముగించమన్నాను.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Ammanudi+March+2020

* * *